ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -293 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 7 ఫిబ్రవరి 2026

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

# భూ భద్రతకు రాజముద్ర



## కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు



**ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం**

**క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు**

**లంచాల వ్యవస్థకు చరమగీతం పాడేలా భూ హక్కు పత్రాలు**

**ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం**

కర్నూలు,**ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం అని చంద్రబాబు అన్నారు.మిగతాది 2లో...

# తప్పులను ఎత్తి చూపితే దాడులా ?

**ప్రణాళికతో పోలీసుల సమక్షంలో జోగి ఇంటిపై దాడి**

**ఇల్లు తగులబడితే ఇంట్లో వారి పరిస్తితి ఏమిటి**

**వచ్చేది మా ప్రభుత్వమే..అందరి లెక్కలు తేలుస్తా**

**జోగి రమేశ్ కుటుంబానికి జగన్ పరామర్శ**

**కూటమి ప్రభుత్వ తీరుపై పోరాడుతామని వెల్లడి**



విజయవాడ,**ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపితే.. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?.. తగలబెడతారా..? అంటూ వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఫెర్ అయ్యారు.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది.. పక్కనే ఉన్న కరెంట్ ప్లగ్స్ అంటుకుని ఉంటే ఇంట్లో ఉన్న వాళ్ళ నాన్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.. బీసీ నాయకుడి వాయిస్ అణగదొక్కాలని ఇలా చేయటం న్యాయమా..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. రమేష్ ఇంటిపై 5 గంటలకు దాడి జరిగితే పోలీసులు, టీడీపీ నేతలు పథక రచన చేశారు.. పోలీసులు, టీడీపీ నేతలతో కలసి ప్లాన్ చేసి దాడి చేశారని విమర్శించారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వెళ్లి.. దాడి జరిగిన ఆ ఇంటిని పరిశీలించిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఆ కుటుంబాన్ని పరామర్శించారు.. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.. వారికి ధైర్యాన్ని చెప్పారు.. ఆ తర్వాత మీడియాతో మిగతాది 2లో...

# స్తంభించిన పార్లమెంట్

## లోక్‌సభలో స్పీకర్ తీరుపై ప్రతిపక్షాల ఆగ్రహం

**ఉభయ సభల్లో అంతరాయం..**

**సోమవారానికి వాయిదా**




న్యూఢిల్లీ
మోడీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనతో పార్లమెంట్ శుక్రవారం స్తంభించింది. ఉభయ సభల్లో వరుసగా ఐదో రోజు అంతరాయం కలిగింది. 2లో...

# రుణ గ్రహీతలకు ఊరట..

## కీలక వడ్డీ రేట్లు యథాతథం



**రెపో రేటును యథాతథంగా ఉంచిన ఆర్బీఐ**

**5.25 శాతంగా కొనసాగనున్న వడ్డీ రేటు**

**ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్న ద్రవ్య పరపతి కమిటీ**

**ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని వెల్లడి**

**'న్యూట్రల్' విధానానికే కట్టుబడిన రిజర్వ్ బ్యాంక్**

# టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు



**బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో నారా లోకేశ్**

**బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపు**

**విశాఖ ఉక్కును లాభాల్లోకి తెచ్చింది కూటమి ప్రభుత్వమేనని స్పష్టీకరణ**

**దేశ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయని వెల్లడి**

విజయవాడ,**ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**
'టీం 11' బృందం కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచుకుని, ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో క్లీన్‌చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మిగతాది 2లో...

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు డెడ్‌లైన్



**మరో మూడు వారాల సమయం**

**అప్పటికీ నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కార చర్యలపై ఆలోచిస్తాం**

**స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం**

న్యూఢిల్లీ **ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**
పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అంశంలో నిర్ణయం తీసుకునేందుకు సుప్రీంకోర్టు స్పీకర్‌కు మరో మూడు వారాల సమయం ఇచ్చింది. అప్పటికీ నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కార చర్యలపై ఆలోచన చేస్తామని హెచ్చరించింది. బీఆర్ఎస్ బీ ఫారం నుంచి కారు గుర్తుపై గెలిచిన శాసన సభ్యులు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి

# విశ్వవిజేత భారత్...

## అండర్19 క్రికెట్‌వరల్డ్ కప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై గ్రాండ్ విక్టరీ

**కేవలం 80 బంతుల్లో 175 పరుగులతో విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ**

**భారీ లక్ష్యఛేదనలో ఫల్కనర్ (115) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఇంగ్లండ్‌కు తప్పని ఓటమి**

**టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనతో అపజయం ఎరుగకుండా టైటిల్ నెగ్గిన టీమిండియా**




**ఢిల్లీ ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**
అండర్-19 క్రికెట్‌లో భారత యువ జట్టు మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హరారే వేదికగా జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. తద్వారా రికార్డుస్థాయిలో ఆరోసారి అండర్-19 ప్రపంచకప్‌ను ముద్దాడి చరిత్ర సృష్టించిందిమిగతాది 2లో...

# మనకెందుకులే అనుకోవద్దు...

## ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది: పవన్ కల్యాణ్

**హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు**

**కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం**

**కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య**

**మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ**



# భూ భద్రతకు రాజముద్ర

(మొదటి పేజి తరువాయి)

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు.

జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు. అయినా.. మీ వారసత్వ భూమిపై వైఎస్ జగన్ ఫొటో ఏమిటని రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకే రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇచ్చి.. మీకు మళ్లీ హక్కు కల్పించానని వివరించారు.

మీ జుట్టు జగన్ తన చేతుల్లో పెట్టుకుని పాలించాడని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కి వెళ్లితే.. ఆయన ఫొటో చూడాలి.. పొలానికి వెళ్లితే ఆయన ఫొటో చూడాలనే విధంగా వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ దుర్మార్గుడి ఫొటో చూడాల్సిన పని ప్రజలకు ఏముందని ఆయన ప్రశ్నించారు. నూటికి 80 శాతం భూ సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. లక్ష ఎకరాల ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూముల రికార్డుల్లో పెట్టారని మండిపడ్డారు. తాడేపల్లె సమీపంలో 10 ఎకరాల ప్రైవేట్ భూమిని హెలిప్యాడ్‌గా మార్చుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగడాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. 70 ఏళ్ల రికార్డున్న ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్చారని తెలిపారు. రాజకీయ లబ్ది, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలు, దుర్మార్గాలు చేశారని వైసీపీ అగ్రనేతల ఆగడాలను సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారు.ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరైనా మీ భూమిపై కన్నేస్తే జైలుకి వెళ్తారని స్పష్టం చేశారు. ఏ ఒక్క తప్పు ఉన్నా ఆ పట్టాదారు పుస్తకం చించేసి.. సరి చేసి ఇంకో పుస్తకం ఇస్తామని వివరించారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. మీకు కాల్ చేసి.. వివరాలు తీసుకుని మార్పులు చేస్తున్నామని తెలిపారు. 91 వేల మంది రైతులకు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఏపీని భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అర సెంట్ స్థలం కోసం కుటుంబంలో తగాదాలు వస్తున్నాయని చెప్పారు. రతనాల సీమ అయిన రాయలసీమ రాళ్ళ సీమగా మారిందని.. అందుకే అన్న ఎన్టీఆర్ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సంకల్పించారని వివరించారు. రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాతే.. చెన్నైకి ఎన్టీఆర్ నీరు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు - నగరి ప్రాజెక్టులు అన్న ఎన్టీఆర్ ఇచ్చారన్నారు. అనంతపురంను ఉద్యానవనంగా మారుస్తున్నామని చెప్పారు. రాయలసీమలో ప్రస్తుతం అత్యధికంగా పంటలు పండించేలా నీరు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో సైతం కరెంట్ ఛార్జీలు పెంచమని చెప్పారు. తాను సీమ బిడ్డనేనని.. అన్న ఎన్టీఆర్ సైతం సీమ బిడ్డేనన్నారు. వైఎస్ జగన్ ఇప్పుడు వచ్చి రాయలసీమ అంటున్నారని పేర్కొన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. పోలవరానికి శనీశ్వరుడిలా అడ్డు తగిలారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. గోదావరి పట్టిసీమ పెట్టి.. కృష్ణా డెల్టాకు ఇచ్చే100 టీఎంసీల నీరు రాయలసీమకు మళ్లించి ఆ ప్రాంతంలో కరువును తొలగించామన్నారు.

కరువు జిల్లాల్లో కియా కార్లు పరుగెత్తాయని సీఎం



చంద్రబాబు తెలిపారు. అలా సీమను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రపంచానికి రాయలసీమ హార్టికల్చర్ అవుతుందని అభివర్ణించారు. నగదు కోసం.. కమిషన్‌లకు కక్కుర్తి పడి ఎన్‌జీటీ అనుమతి లేని ప్రాజెక్ట్ తెచ్చి.. తనపై బురద జల్లాలని చూశారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగభద్ర (టీబీ) డ్యాం నీళ్లు కర్నూలు జిల్లా ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీఎస్ పూర్తి చేసి.. గుండ్రేవుల కోసం పక్క రాష్ట్రాలతో మాట్లాడి ఒప్పించి నిర్మిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్ట్ తానే ప్రారంభించి.. పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టూ తీవ్రవాదులు ఉండే సమయంలో.. ఆ నగరాన్ని తాను అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. వారికి తాను అడ్డు తగులుతున్నానని తిరుపతిలో తనపై దాడికి దిగారని.. కానీ ఆ వెంకటేశ్వర స్వామి తనను కాపాడారన్నారు. బల ప్రదర్శన అనేది ఎన్నికలలో చూపించుకోవాలని.. మిగతా సమయంలో ప్రజా సేవ చేయాలన్నారు.



## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు డెడ్‌లైన్

పార్టీ ఫిరాయించారని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ సుప్రీంకోర్టులో గతేడాది జనవరి 15న స్పెషల్ లీవ్ పిటిషన్(సివిల్) దాఖలు చేశారు. అదేరోజు ఎమ్మెల్యేలు పరిగి శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, టీ ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ పార్టీలు ఫిరాయించారని కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింత ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ సుప్రీంలో రిట్ పిటిషన్(సివిల్) వేశారు.ఆ తర్వాత వాదనలు జరుగుతుండగానే మార్చి 18న బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్(సివిల్) దాఖలు చేశారు. దానం నాగేందర్‌ని ప్రతివాదిగా చేర్చారు. ఈ అన్నీ పిటిషన్లపై గతంలో సీజేఐ ధర్మాసనం విచారణ జరిపి గత జులై 31 వరకు ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించారు. అయితేడ స్పీకర్ కార్యాలయం ఈ మూడు నెలల కాలం ముగించే సమయానికి.. మరింత గడువు కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇదే సందర్భంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కోర్టు ధిక్కార పిటిషన్‌తో పాటు, మరో పిటిషన్ దాఖలు చేశారు. అలాగే పాడి కౌశిక్ రెడ్డి, ఇతరులు మిస్ లీనియస్ అప్లికేషన్లు వేశారు. ఈ పిటిషన్లపై శుక్రవారం జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ద్విసభ్య ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. స్పీకర్ కార్యాలయం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, పిటిషనర్లు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, ఇతరుల తరపున ఏఓఆర్ మోహిత్ రావు హాజరయ్యారు.తొలుత స్పీకర్ తరపున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. మొత్తం పది అనర్హత పిటిషన్లలో ఎనిమిదింటిని స్పీకర్ పరిష్కరించారని కోర్టుకు నివేదించారు. గత విచారణ తరువాత జరిగిన పురోగతిని ధర్మాసనానికి నివేదించారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కొంత సమయం అడిగారని తెలిపారు. అందువల్ల మిగిలిన రెండు పిటిషన్ల పరిష్కారానికి మరో మూడు వారాల సమయం కావాలని కోరారు. మార్చి నెల మధ్యలోగా మిగిలిన వాటిపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని కోర్టుకు వివరించారు.స్పీకర్ తరపు అభ్యర్థనపై పిటిషనర్ల తరపు న్యాయవాది మోహిత్ రావు అభ్యంతరం తెలిపారు. ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 16 నెలలుగా ఈ కేసు నడుస్తోందని, ఉద్దేశపూర్వకంగానే విచారణలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. 'ఒక ఎమ్మెల్యే గెలిచిన ఆరు నెలలకే పార్టీ ఫిరాయించి, కాంగ్రెస్ గుర్తుపై ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. పార్టీ ఫిరాయించిన మరో ఎమ్మెల్యే కుమార్తె కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేస్తే సంబంధిత ఎమ్మెల్యే ప్రచారం చేశారని ఉద్వేగంగా వాదనలు వినిపించారు. వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకునేలా చూడాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు.ఈ వాదనలపై స్పందించిన ధర్మాసనం, గత ఆదేశాల ప్రకారం కేసులో పురోగతిని స్పీకర్ కార్యాలయం తెలిపిందన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని మరో మూడు వారాలు సమయం ఇస్తున్నట్టు జస్టిస్ సంజయ్ కరోల్ వెల్లడించారు. అప్పటికీ స్పీకర్ కార్యాలయం నిర్ణయం తీసుకోకపోతే, కోర్టు ధిక్కరణ చర్యలపై ఆలోచన చేస్తామని ధర్మాసనం పేర్కొంది. మరోవైపు కోర్టులో జరిగిన వాదనలను సోషల్ మీడియాలో పలువురు న్యాయ వాదులు, ఇతరులు వైరల్ చేస్తోన్న అంశంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటివి చేయొద్దని వ్యాఖ్యానించింది.

## విశ్వవిజేత భారత్...

(మొదటి పేజి తరువాయి)

తొలుత బ్యాటింగ్‌లో పరుగుల సునామీ సృష్టించి, ఆపై బౌలింగ్‌లో అద్భుతంగా రాణించి ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసింది.భారత్ నిర్దేశించిన 412 పరుగుల భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. బెన్ డాకిన్స్ (66), బెన్ మేయస్ (45) వేగంగా పరుగులు సాధించారు. అయితే, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టారు. ఒక దశలో 177 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. ఈ సమయంలో కాలెబ్ ఫల్కనర్ (67 బంతుల్లో 115) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 9 ఫోర్లు, 7 సిక్సర్లతో అద్భుత శతకం బాది ఒంటరి పోరాటం చేశాడు. అతనికి జేమ్స్ మింటో (28) నుంచి కొంత సహకారం లభించినా, అది గెలుపునకు సరిపోలేదు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ పోరాటం 40.2 ఓవర్లలో 311 పరుగుల వద్ద ముగిసింది. భారత బౌలర్లలో ఆర్ఎస్ అంబ్రీష్ 3 వికెట్లతో సత్తా చాటగా, కనిష్క్ చౌహాన్, దీపేష్ దేవేంద్రన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 భారీ సిక్సర్లతో ఏకంగా 175 పరుగులు చేసి ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌తో భారత్ భారీ స్కోరుకు బలమైన పునాది పడింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే (53) బాధ్యతాయుతమైన అర్ధశతకంతో రాణించగా, వేదాంత్ త్రివేది (32), విహాన్ మల్హోత్రా (30), వికెట్ కీపర్ అభిగ్యాన్ కుండు (40) విలువైన పరుగులు జోడించారు. చివర్లో కనిష్క్ చౌహాన్ (20 బంతుల్లో 37 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3 వికెట్లు తీశాడు.భారత్ గతంలో 2000, 2008, 2012, 2018, 2022లో అండర్-19 కప్ ను గెలిచింది. ఇప్పుడు రికార్డు స్థాయిలో ఆరోసారి కప్ సాధించి, అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో తన తిరుగులేని ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు త్రివర్ణ పతాకాలను చేతబూని మైదానంలో సంబరాలు జరుపుకున్నారు.

## రుణ గ్రహీతలకు ఊరట..

ఢిల్లీ ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. పాలసీ రెపో రేటును ప్రస్తుతమున్న 5.25 శాతం వద్దే కొనసాగించాలని ద్రవ్య పరపతి కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. దీంతో పాటు తమ 'న్యూట్రల్ మానిటరీ పాలసీ' వైఖరికే కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.

దేశ ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ అంచనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ తెలిపారు. గత డిసెంబర్ సమావేశం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రతికూలతలు పెరిగినప్పటికీ, ప్రభుత్వం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక వ్యవస్థకు సానుకూలంగా ఉన్నాయని ఆయన అన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే, వృద్ధికి ఆటంకం కలగకుండా సమతౌల్యం పాటించడమే 'న్యూట్రల్' వైఖరి ఉద్దేశమని వివరించారు.

ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని, ఆర్బీఐ నిర్దేశించిన సహన పరిమితి కంటే తక్కువగా ఉందని మల్హోత్రా పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాలకు సీపీఐ ద్రవ్యోల్బణ అంచనాలను వరుసగా 4 శాతం, 4.2 శాతానికి సవరించినట్లు తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలు ఆశాజనకంగా ఉన్నాయని, దేశీయ అంశాలే దీనికి కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.గత డిసెంబర్‌లో జరిగిన సమీక్షలో వృద్ధిని ప్రోత్సహించేందుకు ఆర్బీఐ రెపో రేటును 5.5 శాతం నుంచి 5.25 శాతానికి (25 బేసిస్ పాయింట్లు) తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆగస్టు, అక్టోబర్‌లలో రేట్లను స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం రేట్లలో మార్పు లేనందున గృహ, వాహన రుణాలతో సహా ఇతర రుణాలపై వడ్డీ రేట్లు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదు.

## స్తంభించిన పార్లమెంట్

(మొదటి పేజి తరువాయి)

లోక్‌సభ, రాజ్యసభ ఎలాంటి ముఖ్యమైన చర్చలు జరపకుండానే సోమవారం వరకు వాయిదా పడ్డాయి. అమెరికా ప్రయోజనాలకు పూర్తిగా లొంగిపోవడం, వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేయడం, భారత్-చైనా ఉద్రిక్తత సమయంలో కీలకమైన నిర్ణయాలను ఆలస్యం చేయడం వంటి ఆరోపణలను మోడీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రధానంగా చేశాయి. శుక్రవారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు తెలిపాయి. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన వివాదాస్పద పుస్తకం 'ఫర్ ది స్టార్స్ ఆఫ్ డెస్టినీ' చిత్రాలతో కూడిన బ్యానర్‌లను పట్టుకుని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. 'నియంతృత్వాన్ని అనుమతించరు', 'ప్రతిపక్షాలను మాట్లాడటానికి అనుమతించాలి', 'నరేంద్ర లొంగిపోయారు' వంటి నినాదాలు సభలో హోరెత్తాయి.దీని తరువాత, సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైనప్పుడు కూడా ప్రతిపక్షాల నిరసనలు తగ్గలేదు. పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్ల నినాదాలు కొనసాగాయి. ప్రధాని లోక్‌సభను ఎదుర్కోవడానికి భయపడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఈ సమావేశంలో 19 గంటల 13 నిమిషాలు నిరంతర నిరసనలతో సమయం వృథా అయ్యిందని స్పీకర్ ఆరోపించారు. అయితే, ప్రతిపక్షాల డిమాండ్లను ఆమోదించే వరకు బడ్జెట్ చర్చలకు తాము ఏ విధంగానూ సహకరించబోమని, తమ వైఖరిలో మార్పు లేదని ప్రతిపక్షం స్పష్టం చేసింది. అనంతరం సభను సోమవారం వరకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. రాజ్యసభలో కూడా ఇలాంటి నిరసనలే జరిగాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనలు పార్లమెంటు వెలుపలా కొనసాగాయి. 'ఎటువంటి ఒప్పందం అనుమతించబడదు' అనే బ్యానర్‌తో ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్ గేటు వద్ద నిరసన తెలియజేశారు. సస్పెండైన ఎంపీలు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.

## తప్పులను ఎత్తి చూపితే దాడులా ?

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ.. టీడీపీ నేతలు పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి దాడి చేసిన వీడియో ఫుటేజ్ లు కూడా ఉన్నాయన్న ఆయన.. పోలీసుల సమక్షంలోనే నిప్పు పెట్టారు.. దాడి చేసిన టీడీపీ నేతలు మొత్తం చంద్రబాబు, లోకేష్ కి అత్యంత సన్నిహితులే అని తెలిపారు..కళ్లు మూసుకుని తెరిస్తే రెండేళ్లు గడిచాయి.. మరో మూడేళ్లు కళ్లు మూసుకుంటే వచ్చేది మన ప్రభుత్వమే..మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా..? జంగిల్ రాజ్ లో ఉన్నామా..? అనటానికి ఇదో ఉదాహరణగా పేర్కొన్నారు వైఎస్ జగన్.. జోగి రమేష్ ఆయన మీద పెట్టిన అక్రమ కేసులో విచారణకు హాజరయ్యేందుకు వెళ్లిన సమయంలో దాడి చేశారు.. లోకల్ పోలీసులతో పాటు సీపీ ఫోన్ కూడా ఎత్తలేదు.. అంబటి రాంబాబు ఇంటి దగ్గర దహనకాండ సమయంలో కూడా పోలీసులు ఇలాగే చేశారు.. పోలీసుల సమక్షంలోనే అక్కడ కూడా దాడి జరిగిందన్నారు.. జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిళ్లతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమంటూ మండిపడ్డారు.. గుంటూరులో అంబటి రాంబాబు.. ఇక్కడ జోగి రమేష్ ఇంటిని ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడ్డారు.. విధ్వంసం సృష్టించారు. అంబటి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారు. అంబటి ఆఫీస్‌ను కూడా తగలబెట్టారు. అంబటి ఇంట్లో, ఆఫీస్‌లో జరిగిన జంగిల్ రాజ్‌ను.. జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు.. వచ్చేది మన ప్రభుత్వమే.. జగన్ 2.0లో అందరి లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడిన తీవ్రంగా ఖండించిన ఆయన.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది. స్థానిక పోలీసులు, టీడీపీ నేతలు కలిసి ప్లాన్ చేసి దాడి చేశారు. దాడి సమయంలో, పోలీసులు సమక్షంలోనే నిప్పులు పెట్టారు.జోగి రమేష్ విచారణ కోసం హాజరైన సమయంలోనే ఈ దాడి జరిగింది. స్థానిక పోలీసులు మరియు సీపీ ఫోన్ కూడా అందుకోలేదు. ఇటువంటి పరిస్థితి అంబటి రాంబాబు ఇంటి దగ్గర జరిగిన దహనకాండ సమయంలో కూడా కనిపించిందన్నారు వైఎస్ జగన్.. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ప్రతి సమస్యను తీసుకెళ్తాం.. జోగి రమేష్‌పై ఇప్పటి వరకు 12 అక్రమ కేసులు నమోదయ్యాయి. కల్తీ మద్యం కేసులో ఆయనను జైల్లో కూడా పెట్టారు. వైఎస్ జగన్ చెప్పినట్లే, పోలీసులు మరియు వర్గాల సహకారంతో ఆయనపై రాజకీయ భయం, న్యాయ హరాస్మెంట్ కొనసాగుతోంది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు దోషులను బోన్‌లో నిలబెడతామని హెచ్చరించారు వైఎస్ జగన్..

## టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు

(మొదటి పేజి తరువాయి)

ఈ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో లోకేశ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు అనే విషయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలి. నాయకులు ఎంత ఎదిగినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు మన దేవాలయం లాంటి టీడీపీ ఆఫీసుకే వస్తారు. పార్టీని బలోపేతం చేసేందుకు మనం అహర్నిశలు కష్టపడాలి" అని చంద్రబాబు చెప్పిన మాటలను గుర్తుచేశారు."గ్రామస్థాయి నుంచి కాదు, బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. బూత్ స్థాయిలో బలంగా ఉంటేనే టీడీపీ బలంగా ఉంటుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల తర్వాత కొన్ని బూత్‌లలో వేవ్ ఉన్నా ఎందుకు గెలవలేకపోయామనే కారణాలను అన్వేషించాలన్నారు. తన అనుభవాన్ని వివరిస్తూ, "1985 తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా ఎగరలేదు. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పుడు కలిగిన బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఓడిన చోటే గెలవాలని కార్యకర్తలతో కలిసి బూత్‌ల వారీగా సమీక్షించి, నాలుగేళ్లు తూచా తప్పకుండా పనిచేసి విజయం సాధించాం" అని తెలిపారు. సంస్థాగత నిర్మాణంపై నమ్మకంతోనే గెలిచానని, ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఐదు జోన్లలో 4,772 బూత్‌లను బలోపేతం చేసేందుకు 903 మంది సీనియర్ నాయకులను నియమించినట్లు లోకేశ్ వెల్లడించారు. "ప్రతి నాయకుడు బూత్‌కు కనీసం ఒక రోజు కేటాయించి, అక్కడి పరిస్థితులను తెలుసుకుని, పార్టీ బలోపేతానికి నివేదిక ఇవ్వాలి. ఇకపై బూత్ పనితీరు ఆధారంగానే రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో పదవులు దక్కుతాయి," అని ఆయన స్పష్టం చేశారు. పసుపు జెండా కోసం ప్రాణాలు త్యాగం చేసిన అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ, తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని అన్నారు."దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌ది. విశాఖ రైల్వే జోన్ సాధించుకున్నాం. అమరావతి, పోలవరం పనులు వేగవంతం చేశాం. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం," అని లోకేశ్ తెలిపారు. రూ.4 వేల పింఛను, తల్లికి వందనం, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, 16 వేల టీచర్ పోస్టుల భర్తీ వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు."రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. కనీసం 15 ఏళ్లు కలిసికట్టుగా ముందుకు వెళితేనే అభివృద్ధి సాధ్యమని పవనన్న చెప్పారు. మన కూటమిలో విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు ఉండవు. ఏవైనా సమస్యలుంటే మూడు పార్టీలు కూర్చొని చర్చించుకుంటాయి. వైసీపీ మన మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుంది, అందరూ అప్రమత్తంగా ఉండాలి" అని లోకేశ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## మనకెందుకులే అనుకోవద్దు...

### ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది: పవన్ కల్యాణ్

విజయవాడ,ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)

ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు.

హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను,



సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

# హోంగార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలి

### సిపిఐరాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్




**గుంటూరు ప్రతినిధి, ఫిబ్రవరి 6, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
హోంగార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలి అని శుక్రవారం రోజుగుజ్జుల ఈశ్వరయ్య అన్నారు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమితులై, రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను వారి సొంత రాష్ట్రాలకు తక్షణమే బదిలీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.జూన్ 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పటికీ, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను స్థానికత ప్రకారం మార్చిన ప్రభుత్వాలు హోంగార్డుల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. సుమారు 11 సంవత్సరాలుగా హోంగార్డులు ఉద్యోగం ఒక రాష్ట్రంలో, కుటుంబం మరో రాష్ట్రంలో ఉండటంతో మానసిక, ఆర్థిక, కుటుంబపరమైన సమస్యలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారని తెలిపారు.హోంగార్డులు తమ అసలు విధులతో పాటు మంత్రులు, పోలీసు ఉన్నతాధికారుల ఇళ్లల్లో అనధికారిక సేవలకు వినియోగించబడుతున్నారని, రవాణా ఖర్చులు, కుటుంబ బాధ్యతల వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకునే పరిస్థితి లేకుండా పోయిందని, పిల్లలు రెండు రాష్ట్రాల్లో చదువుకోవడం వల్ల భవిష్యత్తులో రాష్ట్ర స్థానికతను కోల్పోయే ప్రమాదం కూడా ఉందన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హోంగార్డులకు పూర్తి వేతనాలు చెల్లించాలని, రోజువారీ వేతనాన్ని రూ. 1,124గా నిర్ణయించాలని, రాష్ట్రంలో హోంగార్డులకు పే స్కేల్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫాం కిట్ మార్పు, వాషింగ్, కవాతు అలవెన్సుల పెంపు, హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్యం, జీఓ నెం.77 ప్రకారం మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.అలాగే హోంగార్డులను విధుల నిమిత్తం రవాణా చేసేందుకు ప్రభుత్వమే బస్సులు ఏర్పాటు చేయాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి హోంగార్డుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో వీడియో సందేశం ద్వారా కోరారు

## లింగాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని కోరుతూ తహసిల్దార్ జి.సుభద్రమ్మ కు వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు




**పాములపాడు ఫిబ్రవరి 6 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఎదురుగా ఉన్న సర్వేనెంబర్-55బి లో ఉన్న 12 సెంట్ల గవర్నమెంట్ స్థలంలో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని కోరుతూ పాములపాడు మండల తహసిల్దార్ జి.సుభద్రమ్మ కు సర్పంచ్ మల్లేశ్వరెడ్డి, టైలర్ వెంకటేశ్వర్లు, గోపాల కృష్ణయ్య, బ్రహ్మయ్య ఆచారి, సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్, ఇల్లూరి శ్రీరాములు, బలవెంకటరమణ, తదితరులు వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# తెలుగు గంగ ప్రధాన కాల్వకు గండి





**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 6, (రిపబ్లిక్ న్యూస్):-** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి మద్రాస్ కు వెళ్లే తెలుగు గంగ ప్రధాన కాలువకు గండిపడింది. బండి ఆత్మకూరు మండల పరిధిలోని నాలుగవ బ్లాకు, ఐదో బ్లాకు మధ్య మద్దిలేరు వాగు వద్ద అండర్ టన్నెల్ ఆనుకొని గండి ఏర్పడింది. విషయం తెలుసుకున్న తెలుగు గంగ అధికారులు హుటాహుటిన గండి పడిన ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. వారితోపాటు కేసీ కెనాల్ ప్రాజెక్ట్ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి, తెలుగు గంగ సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు కంచర్ల మనోహర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కంచర్ల చిన్న లింగారెడ్డి, టిడిపి నాయకులు సిద్ధం ప్రతాప్ రెడ్డిలు పరిస్థితి సమీక్షించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపడుతామని తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని త్వరితగతిన గండిని పూడ్చి యధావిధిగా సాగునీటి విడుదల చేస్తామని తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన కర్నూలు రేంజ్ డీఐజి కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 6)**
ఎమ్మిగనూరు నియోజకవర్గం కలుగొట్లలో నిర్వహించిన "మీ భూమి మీ హక్కు" పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కర్నూలు రేంజ్ డీఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా చర్యలను సమగ్రంగా పర్యవేక్షించిన అధికారులు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలుగొట్ల హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# దశాబ్దాలుగా రోడ్డు సమస్య

## స్థానిక టీడీపీ నేతల చొరవతో శాశ్వత పరిష్కారం

### రూ. 15 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం



**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్) ; -**
మండల కేంద్రమైన బండి ఆత్మకూరులోనీ మఠంపేటలో రాగి చెట్టు వద్ద దశాబ్దాల కాలంగా రహదారి ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఏళ్ళ తరబడి రోడ్డు సమస్య పరిష్కారానికి నోచుకోక అపరిశుభ్రంగా, అపరిస్కృతంగా ఉండేది. అయితే మురుగు నీరుపారెందుకు సరైన మార్గంలేక రోడ్డు పై పారేది. అది కూడా కుందూ నదిలో కలిసేది.అయితే కుందూ నీటినే ప్రజలు అన్ని అవసరాలకు వాడుకుంటూ,చివరకు కొంత మంది త్రాగు నీరుగా వినియోగిస్తున్నారు. అగర్తల నిర్మాణం ఉండేది కాదు. దీంతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుందని పలువురు కాలనీ తెలిపారు. అలాంటిది దశాబ్దాల కాలంగా రాకపోకలు లేక అపరిశుభ్రంగా మారిన దారికి పరిష్కారానికి నోచుకోక ఉండేది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి నరసింహారెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ బైరెడ్డి లక్ష్మిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల చిన్న లింగారెడ్డి చొరవతో శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజ్ నిర్మాణం చేపట్టడం జరిగింది. పంచాయతీరాజ్ ఏఈ వెంకట రాముడు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఏళ్ళ తరబడి సరైన రోడ్డు మార్గం లేక అవస్థలు పడుతున్న ప్రజలకు ప్రస్తుతం జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు సంతోషాన్ని కలిగిస్తున్నాయి. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సిసి రోడ్డు నిర్మాణం పూర్తయితే రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుమల లడ్డుపై రాజకీయాలు మానాలి

## సుప్రీంకోర్టుసీబీఐ నివేదికలను విస్మరించి వివాదం రెచ్చగొడుతున్నారు : ఎస్.వి. మోహన్ రెడ్డి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 6)**
తిరుమల లడ్డు అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం అనవసరంగా వివాదంగా మార్చే ప్రయత్నాలను తక్షణం ఆపాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు మూడు రాష్ట్రాలకు చెందిన సీబీఐ అధికారులు నిర్వహించిన దర్యాప్తులో లడ్డులో ఎలాంటి జంతు కొవ్వు కలవలేదని స్పష్టమైన నివేదిక ఇచ్చినప్పటికీ, కూటమి నేతలు ఇంకా వివాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు.
ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు వాస్తవాలను విస్మరించి తిరుమల వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన పవిత్ర క్షేత్రంపై రాజకీయ ఆరోపణలు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ వ్యాఖ్యలు కోట్లాది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు.తిరుమల తిరుపతి దేవస్థానాల ప్రతిష్ఠను దిగజార్చే వ్యాఖ్యలు సీఎం స్థాయికి తగవని, రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని కావాలనే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. సిట్, సీబీఐ నివేదికలపై ప్రశ్నలు ఎదురైనప్పుడు సమాధానం ఇవ్వకుండా మీడియాపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు కూడా దారుణమన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు కుట్రపూరితంగా ఈ అంశాన్ని వాడుకుంటున్నారని ఎస్.వి. మోహన్ రెడ్డి విమర్శించారు. వైఎస్ జగన్ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు జీతాల పెంపు, ఇళ్ల పట్టాల పంపిణీ, ఆలయాల అభివృద్ధి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని గుర్తు చేశారు.వైఎస్ కుటుంబం ఎప్పుడూ ఏ మతాన్నీ కించపరిచేలా వ్యవహరించలేదని, దేవాలయాల పరిరక్షణకే ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. తిరుపతి లడ్డును కోట్లాది మంది భక్తులు దైవ ప్రసాదంగా భావిస్తుంటే, దానిపై అనవసర అనుమానాలు సృష్టించడం సరికాదన్నారు. ప్రసాదం పేరుతో రాజకీయాలు మానుకొని, తిరుమల తిరుపతి దేవస్థానం గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని ఆయన హితవు పలికారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లాలి.

### ఏపీ జి అండ్ బిసి డైరెక్టర్.



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 6 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పొలాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లి వారికి అర్థమయ్యేలా తెలియజేయాలని మంగళగిరి వర్క్ షాప్ లో తెలియజేశారని శనివారం రైల్వేకోడూరులో ఏపీజీ మరియు బిసి డైరెక్టర్ పులెల రమేష్ బాబు తెలియజేశారురాజంపేట,కోడూరు నియోజకవర్గాల బూతు స్థాయిలో పార్టీని పటిష్ట చేయు కేఎస్ఎస్ లు బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు క్లస్టర్లు ఇన్చార్జిలు ఎమ్మెల్యేలు వారి వారి పరిధిలో బూతు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయిలో ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలిసి ప్రజలతో మమేకమై పార్టీ విధి విధానాలు పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడం, వారు ఏ విషయాలలో నిరుత్సాహంగా ఉన్నారో తెలుసుకుని వారికి న్యాయబద్ధంగా రావలసిన ప్రతి పథకాన్ని అందేలా కృషి చేయడం, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,చేపట్టబోయేవి వారికి తెలియజేయడం వారిని కలుపుకుని భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేయడం కొరకు ఈ వర్క్ షాప్ లో తెలుసుకున్నవి ప్రజలకు తెలియజేయాలి ఈ కార్యక్రమంలొ రాష్ట్ర ఖాది చిన్న పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి స్టేట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మ శివ, ఓబులవారిపల్లె మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రాజు,,కోఆర్డినేటర్ విజయ్ భాస్కర్ రాజు, ఓబులవారిపల్లి క్లస్టర్ రెడ్డయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాలకు రూ.334.77 కోట్ల చెక్ అందజేత

## స్త్రీనిధి ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన

### శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ -బ్లాక్ రిసోర్ సెంటర్ నూతన భవనం ప్రారంభం



**శింగనమల సంక్షేమం, ఫిబ్రవరి 06,(రిపబ్లిక్ న్యూస్):**
జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ నూతన కార్యాలయ భవనాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. ద్వాక్రా సంగాల మహిళలు ఏర్పాటుచేసిన ద్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి అక్కడ మహిళలతో మాట్లాడుతూ వారు ఉత్పత్తి చేసిన వస్తువులను కొనుగోలు చేశారు.అనంతరం జిల్లా కేంద్రంలోని రూడ్ సెట్ సంస్థ ద్వారా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ - ఎంటర్ ప్రెన్యూరు ప్రమోషన్ గురించి శిక్షణ పొందిన మహిళలు కు సర్టిఫికెట్లు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని ఎస్.హెచ్.జి. గ్రూపు సభ్యులకు బాంక్ లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి పథకం ల ద్వారా 4002 మహిళా పొదుపు సంఘాలకు 334.77 కోట్ల రూ.ల చెక్ ను అందజేశారు.

**మహిళా సాధికారత కూటమి ద్వారానే సాధ్యం**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలవుతున్న స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాంను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారత అంటే కేవలం అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా మహిళల హక్కులు, గౌరవం, భద్రత, స్వావలంబనను సమాజం గుర్తించడమేనన్నారు. ఒక మహిళ ఎదిగితే కుటుంబం, సమాజం, దేశం ఎదుగుతుందని, మహిళల సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు "స్వయం"బ్రాండ్**
శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లో స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం అమలవుతూ డ్వాక్రా సంఘాలకు ఇప్పటివరకు రూ. 334.77 కోట్లను బ్యాంక్ లింకేజ్, శ్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్ పథకాల ద్వారా రుణాల రూపంలో అందజేశామని తెలిపారు.ఎస్ వి ఈ పి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలను గుర్తించి సుమారు 2000 మందిని ఎంటర్‌ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో శిక్షణ, ఆర్థిక మద్దతు, మార్కెటింగ్ సహాయం అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో బ్లాక్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలే నాయకత్వం వహిస్తూ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండింగ్ కల్పించేందుకు "స్వయం" అనే బ్రాండ్ పేరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖరారు చేసినట్లు తెలిపారు. స్థానిక మార్కెట్లతో పాటు జాతీయ,




అంతర్జాతీయ మార్కెట్లలో డ్వాక్రా ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని అన్నారు.స్థానిక అవకాశాలు, వ్యవసాయవ్యవసాయేతర ఉత్పత్తుల ఆధారంగా మహిళలకు సుస్థిర జీవనోపాధి, స్థిరమైన ఆదాయం కల్పించడమే ఎస్ వి ఈ పి ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

# సేవాలాల్ జయంతికి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టాలి

## జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్





**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 06,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**పోలీస్ పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు**

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13, 14, 15వ తేదీలలో గుత్తి మండలం సేవాగఢ్ లో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను సజావుగా నిర్వహించాలన్నారు. వేడుకల కోసం పోలీస్ వారు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్, బ్యారికేడ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ నుంచి బస్సులు ఏర్పాటు చేయాలని, గుత్తి - గుంతకల్లు మధ్యలో సేవాగఢ్ వద్ద స్టాపింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు బస్సులను కేటాయించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సేవాలాల్ కు వెళ్లే రోడ్ లో జంగిల్ క్లియరెన్స్ చేయాలని, గుంతలు పూడ్చాలని, పార్కింగ్ ప్రాంతాలను శుభ్రం చేయాలని, అవసరమైనచోట బ్యారికేడింగ్ చేయాలని, శానిటేషన్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, ఆర్డబ్ల్యుఎస్ శాఖ నుంచి తాగునీటిని అందుబాటులో ఉంచాలని, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ పాటిస్తూ స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నుంచి మూడు రోజులపాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, 104, 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులతో డిటిడబ్ల్యుఓ సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

**వివిధ ఉన్నతాధికారులు, అధికారులు, ట్రస్ట్ సభ్యులు**

ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్పి శ్రీనివాస్, గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవనాయక్, ట్రస్ట్ నుంచి అశ్వత్థనాయక్, బాలానాయక్, డీఎల్డిఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ శ్రీనివాసులు, ఆర్.అండ్.బి డిఈఈ సత్యనారాయణ, గుత్తి, గుంతకల్లు తహసీల్దార్లు పుణ్యవతి, రమాదేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆర్అండ్బి ఎస్ఈ మురళీకృష్ణ, ఏపీఎస్ఆర్టీసీ డిఎం ఖాజావలి, గుత్తి పిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు, ఎంపీడీవో ప్రభాకర్, పీఆర్ ఏఈఈ మల్లేష్ నాయక్, ఎస్పిడిసిఎల్ డిఈ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కిసాన్ డ్రోన్ ఊబరిజేషన్

**గుత్తి ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి మండలంలో ఏ డి ఏ ఆఫీస్ నందు జరిగిన కిసాన్ డ్రోన్ ఉబరిజషన్ కార్యక్రమం నకు అనంతపురం జెడిఎ ఎం రవి రావడం జరిగింది. గుత్తి ఏ డి ఏ ఆధ్వర్యంలో లో గుత్తి డివిజన్ లోని 5మండలాల వ్యవసాయ అధికారిలతో మరియు గుత్తి మండల రైతు సోదరులతో జరిగిన మీటింగ్ నకు సంభందించి, ప్రతి రైతు కిసాన్ డ్రోన్ అప్ సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.ఏ రైతుకైనా డ్రోన్ ద్వారా తమ తమ పంట పొలాలో మందులో పిచికారీ చేయాలంటే ముందుగానే డ్రోన్ అప్ లో పేరు నమోదు చేసుకొంటే నేరుగా డ్రోన్ సర్వీస్ రైతు పొలం వరకు వచ్చి సేవలు అందిస్తారు అని తెలియ చేశారు.కిసాన్ డ్రోన్ అప్ ద్వారా రైతులకు మేలైన లాభం అవుతుంది అని తెలిపారు.అదేవిదంగా గుత్తి పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా లో ఉన్న కేమిసైడ్ పురుగు మందులు పేషసైడ్ తయారు చేసే కంపెనీ ని తనిఖీ చేశారు. అక్కడి యాజమాన్యం తో కలిసి నాన్యమైన పురుగు మందులను ఉత్పత్తి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో గుత్తి ఏ డి ఏ వెంకట రాముడు టటెక్నికల్ ఏవో శశికల, వంశీ, గుత్తి డివిజన్ 5 మండలాల ఏవో మొహమ్మద్ ముస్తాన్ ఖాన్ వ్యవసాయ అధికారులు ఏవో లు రైతులు పాల్గొన్నారు..

# కర్నూలుజిల్లా సమస్యల పై సీఎం చంద్రబాబు కు వినతిపత్రం సర్పించిన కర్నూలుఎంపీ నాగరాజు

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 6, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు జిల్లాలోనెలకొన్న పలు సమస్యలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సీఎం చంద్రబాబు నాయుడుదృష్టికి తీసుకెళ్లారు.మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల కు విచ్చేసిన సీఎం కు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన ఎంపీ, ఈ మేరకు సమస్యల పై వినతి పత్రం సమర్పించారు.. జిల్లాలో సాగు, తాగు నీరందించే వేదవతి ప్రాజెక్టు ను త్వరగా నిర్మించాలని, అలాగే పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలలో జల్ జీవన్ మిషన్ ను అమలు చేసి సురక్షితమైన తాగు నీటి ని అందించాలని, ఇక ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర కనెక్టివిటీని పెంచే కర్నూలు బళ్ళారి జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కర్నూలుఎంపీ నాగారాజు కోరారు

# అర్హత కలిగిన ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్

## కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్







**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 06,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తామని కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ( ఐ.అండ్.పీఆర్ ) ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశాన్ని కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యులు, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ, డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్యతో కలిసి కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ నిర్వహించారు.

**జిల్లాలో తొలి విడతగా 551 అక్రిడిటేషన్ లు మంజూరు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో తొలి విడతగా 551 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. ఇందులోభాగంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆలోచించి అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరగా, క్రమం తప్పకుండా పత్రికలు, పీరియాడికల్స్ డిఐపిఆర్ఓ కార్యాలయానికి అందచేయాలని, నిజాయితీగా ఉండే వాళ్లకి, ఎలాంటి తప్పులు చేయని వారికి నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**వివిధ ఉన్నతాధికారులు, కమిటీ సభ్యులు**

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎస్.మహమ్మద్ అయుఫ్, ఏ.షఫీఉల్లా, సి.రవికుమార్, సి.ప్రతాప్, కె.అనిల్ కుమార్ రెడ్డి, యం.మల్లికార్జునరావు, వి.రామకృష్ణుడు, బి.సురేష్ బాబు, జి.చంద్రశేఖర్, ఎస్ఎండి.రసూల్, ఆర్.రామంజినేయులు, ఆర్వీఎస్.ప్రసాద్, డిఎంహెచ్ఓ కార్యాలయం డిఎంఈఓ, లేబర్ కార్యాలయం ఏసీఎల్ లావణ్య, హౌసింగ్ శాఖ మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ పీవో, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శివయ్య నాయుడు మాతృమూర్తి భౌతిక కాయానికినివాళులర్పించిన, కూడా చైర్మన్.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 6 రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లె మండలం మంగళంపల్లి పంచాయతీ సర్పంచ్ కాకర్ల శివయ్య నాయుడు మాతృమూర్తి కాకర్ల చిరంజీవమ్మ మరణించిన వార్త తెలుసుకున్న కూడా చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి శుక్రవారం మంగళంపల్లి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆమె కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని, ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు, ఆమె కుమారుడు స్థానిక సర్పంచ్ శివయ్య నాయుడుని కలిసి అండగా ఉంటామని అన్ని విధాల ఆదుకుంటామని ఆయనకు భరోసా ఇచ్చారు ఆయనతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఆమెకు నివాళులు అర్పించారు.

# బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం





**గుత్తి ఫిబ్రవరి 06(రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి గురుకుల బాలికల పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఇలాంటి పోటీలను నిర్వహించడం వలన విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి, వారిని చదువులోనే కాకుండా ఆటపాటల్లో కూడా ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా తయారు చేయవచ్చు అని ప్రిన్సిపల్ స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యార్థిని, ప్రస్తుత స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ గా పని చేస్తున్నటువంటి శ్రీమతి పద్మజ విచ్చేసి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంత ఉత్పత్తుల ప్రదర్శన

## డిడిఎం అనురాధ



**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 06, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని అంబేద్కర్ భవన్ లోగ్రామీణ ప్రాంత ఉత్పత్తుల ప్రదర్శన నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాబార్డు, నేస్తం ఎన్జీఓ సంయుక్తంగా 6 నుంచి 8 వరకు మూడు రోజులు పాటు నిర్వహిస్తు న్నామని డిడిఎం అనురాధ తెలిపారు. ఆర్ డి టి ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనంత గ్రామీణ మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. నాబార్డ్ ద్వారా వివిధ వృత్తులలో నైపుణ్యం పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతన్నలు, నేతన్నలు గ్రామీణ ప్రాంత ఉత్పత్తులు పనిముట్లు, ఆభరణాలు, ఇతర చేనేత వస్త్రాలనుప్రదర్శనతో పాటు నమ్మకం చేయనున్నట్లు డి డి ఎం అనురాధ తెలియజేశారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన వస్తువులు, వివిధ కళాకృతులను తక్కువ ధరలకు అందించనున్నట్లు ఆమె తెలిపారు. నాబార్డ్ సహకారంతో శిక్షణ పొంది స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతులు, చేనేతల వివిధ దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అవకాశాన్ని నగరవాసులతోపాటు ఉమ్మడి జిల్లా ప్రజలు సందర్శించి గ్రామీణ ప్రాంతాల రైతులను, స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని డీడియం అనురాధ, మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆర్ ఎం నరేష్ రెడ్డి, శ్రీదేవి, ఎల్ డి ఎం విజయలక్ష్మి,రూడ్ సెట్ రమణ, నాబార్డ్, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం

## వివిధ క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ వెల్లడి





**అనంతపురం స్పోర్ట్స్, ఫిబ్రవరి 06,(రిపబ్లిక్ న్యూస్):** వివిధ క్రీడలు ఆటల పోటీల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అందులో భాగంగా వార్షిక పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 ను జిల్లా ఎస్పీ జగదీష్ ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం జిల్లా పోలీస్ పేరేడ్ మైదానంలో ప్రారంభమైన ఈ క్రీడలు ఫిబ్రవరి 6 నుండి 9 వరకు మూడు రోజులపాటు జరగనున్నాయి. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఈ స్పోర్ట్స్ మీట్లో జిల్లాలోని ఏ.ఆర్., స్పెషల్ పార్టీ విభాగాలతో కలిపి ఏడు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా... స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ను పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ ఈ బృందాలను పరిచయం చేసుకుని వారి నుంచీ గౌరవవందనం స్వీకరించారు.

**సిబ్బంది మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ మాట్లాడారు. వివిధ రకాల క్రీడలు, ఆటల పోటీల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం కల్గుతుందని జిల్లా ఎస్పీ వెల్లడించారు. నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారానే మానసికంగా దృఢంగా ఉండగలమని జిల్లా ఎస్పీ జగదీష్ అభిప్రాయపడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని... నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ సంవత్సరం స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహిస్తు న్నామన్నారు. హోదాలు మరచి అందరూ ఒక బృందంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుందని చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వకవాతావరణం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే సమిష్టితత్వం అలవడుతుందని, సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుందని, సమిష్టిగా సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కోవచ్చ న్నారు.పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యన్నారు. ఈ స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి, నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. జిల్లాలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీసు క్రీడల్లో బాగా రాణించి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ...800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ , ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్వినీ మణిదీప్ ,ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి(ఏ.ఆర్ ), సూర్యనారాయణరెడ్డి (డిటిసి), సి.ఐ లు ధరణికిశోర్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్ , వెంకటేష్ నాయక్ , నీలకంఠ, జయపాల్ రెడ్డి, శివగంగాధర్ రెడ్డి, దేవానంద్ , రాగిరి రామయ్య, వలీబాష, కరుణాకర్ ,ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, ఎస్సైలు రుష్యేంద్రబాబు, గౌస్ ,ఆర్ ఎస్ ఐ లు జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్ , రమేష్ నాయక్ ,జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు నగర ప్రగతే లక్ష్యం: మంత్రి భరత్ స్పష్టం

**అభివృద్ధి పనుల్లో జాప్యం సహించేది లేదు**

**గుత్తేదారులకు తుది హెచ్చరిక**

**పాత రుసుములకే ట్రేడ్ లైసెన్సులు**

**వీధి కుక్కల బెడదకు బ్రేక్**

**తాగునీటిపై ప్రత్యేక ఫోకస్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 6)**
కర్నూలు నగర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి వార్డుల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తేదారుల వారీగా జాప్యమైన పనులను పరిశీలించిన మంత్రి, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం సహించబోమని, సమస్యలు ఉంటే పరస్పర సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ట్రేడ్ లైసెన్స్ రుసుములు పెంచకుండా పాత రుసుముల ప్రకారమే వసూలు చేయాలని మంత్రి సూచించారు. అలాగే మున్సిపల్ దుకాణాల అద్దె బకాయిలను వెంటనే రాబట్టాలని అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సంతాన నియంత్రణ కేంద్రంలో





రోజువారీ చికిత్స సామర్థ్యాన్ని 100 శునకాలకు పెంచాలని తెలిపారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ విష్ణుమూర్తి, డీసీపీ వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, ఆర్వోలు జునైద్, వాజీద్, స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు, ఏఈలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులనుసొంత పనులకు వాడుకున్న హైస్కూల్ కరస్పాండెంట్.



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 6. రిపబ్లిక్ న్యూస్.** తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. చదువు నేర్పాల్సిన పాఠశాలే విద్యార్థులకు నరకంగా మారిందా అనే అనుమానాలకు తావిచ్చే ఘటన ఒకటి వెలుగుచూసింది. రైల్వే కోడూరు పట్టణంలోని హెన్రీ మేయర్ మెమోరియల్ హై స్కూల్ కారస్పాండెంట్ కే. దేవ సుందరం తన స్వంత పనుల కోసం ఎనిమిదో తరగతి విద్యార్థులను ఇంటికి తీసుకువెళ్లి సొంత పనులు చేయించడంతో పాటు, పనులు సరిగా చేయలేదన్న కారణంతో వారిని తీవ్రంగా కొట్టాడనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హెన్రీ మేయర్ మెమోరియల్ హై స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న వేడుక రోహిత్ కుమార్, మరో విద్యార్థి మన్యం గౌతం అనే ఇద్దరు విద్యార్థులను కారస్పాండెంట్ దేవ సుందరం తన వ్యక్తిగత అవసరాల కోసం ఇంటికి తీసుకువెళ్లాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అక్కడ పనులు చేయించుకుని, పనులు సరిగా చేయలేదని తీవ్రంగా కొట్టి అమానుషంగా హింసించాడని వారు వాపోతున్నారు. ఈ ఘటనలో అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, తీవ్రంగా గాయపడ్డ రోహిత్ నడవలేని పరిస్థితిలో ఉండగా ఆటోలో తీసుకొచ్చి స్కూల్ సమీపంలో వదిలేసి వెళ్లిపోయాడని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇంటికి చేరుకున్న రోహిత్ బాధతో అన్నం కూడా తినకుండా పడుకోవడంతో తల్లి గట్టిగా అడగ్గా తనకు జరిగిన దారుణాన్ని బయటపెట్టినట్లు తెలిపారు. మా కొడుకుని చదువు కోసం బడికి పంపితే, ఉపాధ్యాయుడే పనిమనిషిలా వాడుకున్నాడు. పని చేయలేదని కొట్టాడు. ఇది ఎంతవరకు న్యాయం? అని బాధిత విద్యార్థి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో శుక్రవారం నాడు బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల వద్దకు చేరుకుని కారస్పాండెంట్ని నిలదీశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ పిల్లలకు న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను వేడుకున్నారు. విద్యా ఆలయాల్లోనే విద్యార్థులు సురక్షితంగా లేని పరిస్థితి నెలకొనడం తల్లిదండ్రుల్లో భయాందోళనలకు దారితీస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు ఎలా స్పందిస్తారన్నది, కారస్పాండెంట్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సి ఉంది.

# వైసీపీ నేత బాబుల్ రెడ్డిపై కూటమి నేతల తీవ్ర విమర్శలు

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 6. రిపబ్లిక్ న్యూస్.**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. వైసీపీ నేత, పుల్లంపేట ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి అలియాస్ బాబుల్ రెడ్డిపై కూటమి నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుల్లంపేట మండల టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిపై వైసీపీ నేత బాబుల్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని మండిపడ్డారు. రూపానంద రెడ్డి గత ఇరవై సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉంటూ, అనతి కాలంలోనే కూటమి తరపున ప్రజాదరణ పొందిన నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పరంగా ముందు వరుసలో నిలిచిన నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 400 ఎకరాలకు పైగా భూములు ఆక్రమించారని రూపానంద



రెడ్డిపై బాబుల్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. నిజంగా భూకబ్జాలు ఎవరు చేశారో తమ చిట్టా విప్పితే ఆరోపణలు చేసిన వారే తలదించుకోవాల్సి వస్తుందని కూటమి నేతలు స్పష్టం చేశారు. పుల్లంపేట మండలానికి సర్పంచ్‌గా కూడా సరిపోని వ్యక్తి, నిలువెత్తు నిజాయితీకి మారుపేరైన రూపానంద రెడ్డిపై నిందలు వేయడం తగదని విమర్శించారు. అవినీతి ఎవరు చేశారో తేల్చేందుకు బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ బాబుల్ రెడ్డికి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని, స్థలాన్ని బాబుల్ రెడ్డే నిర్ణయించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పుల్లంపేట మండలంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూములను ముద్దా వెంకటసుబ్బారెడ్డి అలియాస్ బాబుల్ రెడ్డి మరియు అతని అనుచరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చెరువులు, వాగులు, అడవులు, స్మశానవాటికలు, ఎస్సీఎస్టీ భూములు సహా ప్రభుత్వానికి చెందిన ఏ భూమి కనిపించినా కబ్జా చేయడమే వారి పనిగా మారిందని విమర్శించారు.
బాబుల్ రెడ్డి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూ ఆక్రమణలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాపర్ల చంద్రశేఖర్ నాయుడు, పోలీ జగదీశ్వర్ రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి, చందు ఈశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందు ఈశ్వర్, జాగ్వారిపల్లి సర్పంచ్ శంకర్ రెడ్డి, దళవాయపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి, చీమశెట్టి నారాయణ, పోలూరు కృష్ణమ నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్, ఏం. మల్లికార్జున, మాజీ మార్కెట్ చైర్మన్ పోలూరు కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీలను ఆకస్మిక తనఖీ చేసిన ఎంపీపీ..

**విద్యార్థులను, ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకున్న ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని**

**అంగన్వాడి ఫ్లోర్ లీకేజ్ కు ఎంపీపీ గారి నిధులు..**

**మహానంది ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలంలో ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీలను ఆకస్మికతనికి చేసిన ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని గారు. శుక్రవారం మండలంలోని పుట్టుపల్లె, శ్రీనగరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీలను సందర్శించి రికార్డులు పరిశీలించి పిల్లలతో మమేకమై వారికి సరైన మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఏవైనా సమస్యలు ఉన్నాయా అడగ్గా శ్రీనగరం నందు పాఠశాలకు కాంపౌండ్ వాల్ కావాలని ఉపాధ్యాయులు కోరినట్లు, అదేవిధంగా పుట్టుపల్లె అంగన్వాడి సెంటర్ వర్షాకాలంలో లీకేజ్ అవుతున్నాడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పిల్లలు తెలియడంతో వెంటనే ఎంపీపీ గారి నిధులనుండి త్వరితగతిన పని మొదలుపెట్టి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. గర్భవతులు, బాలింతలకు పోషకాహార కిట్లు నెలనెలా వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు వారికి కావలసిన ప్రతి ఒక్కటి ప్రభుత్వం అందజేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంచర్ల శివ, క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఉల్లి మధు, కందుల రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏపిపిఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## ఇంచార్జి డిఆర్ఓ రామ్మోహన్



**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 06,(రిపబ్లిక్ న్యూస్):**
ఏపిపిఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి డిఆర్ఓ రామ్మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని ఇంచార్జి డిఆర్ఓ ఛాంబర్ లో ఏపిపిఎస్సి పరీక్షలకు సంబంధించి సమన్వయ సమావేశాన్ని ఇంచార్జి డిఆర్ఓ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లాలో ఏపిపిఎస్సి పరీక్షలను (ఫోర్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ రిటన్ టెస్ట్, ఓఎంఆర్ బేస్డ్ ఆబ్జెక్టివ్ టైప్) నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం సెషన్ 9:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ 02:30 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు లైజన్ అధికారులుగా తహసిల్దార్లు శేషారెడ్డి, దాసరి ఓబులేసు, శ్రీధర్ మూర్తి, పుణ్యవతిలను నియమించడం జరిగిందన్నారు. ఈ నెల 9, 10వ తేదీలలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ , అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ (మెయిన్స్) పరీక్షలకు సంబంధించి 691 పోస్టులకు 13,845 మంది అభ్యర్థులు, అలాగే తనెడర్ ఇన్ ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ కు సంబంధించి 10 పోస్టులకు 3,190 మంది అభ్యర్థులు, 11వ తేదీన నిర్వహించే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ - 3 ఇన్ ఏపీ ఎండోమెంట్ సబార్డినేట్ సర్వీస్ కు సంబంధించి 07 పోస్టులకు 20,106 మంది అభ్యర్థులు, 12, 13వ తేదీలలో నిర్వహించే ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ కు సంబంధించి 100 పోస్టులకు 2,346 అభ్యర్థుల పరీక్షలకు హాజరవుతారన్నారు. పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలలో పటిష్ట బందోబస్తు నిర్వహించాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల సెషన్ కు 8 గంటల నుంచి 8:45 గంటల వరకు (గ్రేస్ పిరియడ్ 15 నిమిషాలతో కలుపుకొని) పరీక్ష హాల్లోకి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల సెషన్ కు 1 గంట నుంచి ఒకటి 45 గంటల వరకు (గ్రేస్ పిరియడ్ 15 నిమిషాల తో కలుపుకొని) పరీక్ష హాల్లోకి అనుమతించడం జరుగుతుందని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఏపిపిఎస్సి సెక్షన్ ఆఫీసర్లు వై.శ్రీనివాస్, వై.మల్లికార్జునరావు, లైజన్ అధికారులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేశఖాండన మహోత్సవ ఆహ్వానానికి పత్రిక అందజేసిన చెరువు పల్లి గ్రామానికి చెందిన ఒగిలి బండి చాంద్ బాషా...



**బనగానపల్లె ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)** చెరువు పల్లె గ్రామంలోని ఒగిలి బండి వలి కుమారుడు చాంద్ భాషా తన కూతురి కేశకాండన మహోత్సవం కార్యక్రమానికి గౌరవనీయులు మాజీ శాసనసభ్యులు శ్రీ కాటసాని రామిరెడ్డి గారిని తమ స్వగృహం నందు కలిసి పత్రికను అందజేసీ ఆరవ తేదీ తమ స్వగృహము చెరువు పల్లె గ్రామం జరగబోయే కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరుపల్లి గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు మరియు యువత పాల్గొని ఆహ్వానించడం జరిగింది.

# కొన్యాల ప్రైమరీ మరియు హై స్కూల్ పిల్లల తల్లిదండ్రుల ఘోష పట్టించుకోని సర్పంచ్ మరియు కార్యదర్శి

**హత్నూర: 06 ఫిబ్రవరి26 ( రిపబ్లిక్ న్యూస్)**
కొన్యాల సర్పంచ్ మరియు కార్యదర్శి స్కూల్ పిల్లల కొరకు అలాగే శ్రీ బాలాజీ కిరణా స్టోర్ కు 10 మీటర్లో ఉన్న వెనకాల సైడ్ హాస్పిటల్ ముందటి సైడ్ స్కూల్ హాస్పిటల్లో సోమవారం మరియు శుక్రవారం గర్భిణీ స్త్రీలు చెక్అప్ కోసం హాస్పిటల్ కి వస్తుంటారు కాబట్టి ఆ కిరణ షాపులో సిగరెట్లు గుట్కాలు అలాంటివి హానికరమైన పదార్థాలు తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలకు ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంటది అని కోరుతున్నాము ముందున్న ప్రైమరీ స్కూల్ పసికందులను దృష్టిలో పెట్టుకొని శ్రీ బాలాజీ కిరణ స్టోర్ ను ఇక్కడి నుంచి తొలగించమని సర్పంచ్ గారికి మరియు కార్యదర్శి గారినకి వినతి పత్రం అందజేస్తే మా పిల్లలు సంగారెడ్డిలో చదువుతున్నారు మాకు ఎలాంటి సంబంధం లేదు అని చెప్పారు ప్రాణం నష్టం జరిగితే మా పిల్లలకి ఏమీ జరగదు అని సర్పంచ్ మరియు కార్యదర్శి గారు చెప్పారు ఈ విషయమై ఈరోజు ఎంపీడీవో సార్ గారికి వినతి అందజేశాము గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి గారు స్పందించలేరు కాబట్టి



ఎంపీడీవో సార్ గారికి నితిపత్రం అందజేశాము ఎంపీడీవో సార్ గారు స్పందించకపోతే సోమవారం రోజు ప్రజావాణిలో వివరిస్తామని హెచ్చరిస్తున్నాము గ్రామ ప్రజల మాటలు వినకుండా వ్యవహరిస్తున్న గ్రామ సర్పంచ్ పైన మరియు కార్యదర్శి పైన వాళ్ల పదవులకు అనర్హత వేటు వేయాలని కలెక్టర్ గారిని కోరుతాము అర్హత వెయిట్ వేసేవరకు ఊరుకోమని వెచ్చరిస్తున్నాము ఈ విషయమై ఎంపీడీవో గారు కూడా ఎలాంటి యాక్షన్ తీసుకో లేకపోతే వారి పైన కూడా కలెక్టర్ గారికి వివరించి వారిపైనే యాక్షన్ తీసుకోవాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతాము కలెక్టర్ గారిని గ్రామ సర్పంచి గాని కార్యదర్శి గాని ఎంపీడీవో గాని పైనుంచి ప్రజలు ఉన్నాయని చెబుతున్నారు ఆ పైనుంచి ప్రెజర్ ఎవరు చేస్తున్నారో తెలియదు కానీ మీరు ప్రజల కోసం ఎన్నుకోబడ్డ వారు కాబట్టి ప్రజల కోసం సేవ చేయండి లేదంటే మీ పదవులకు రాజీనామా చేయండి ముఖ్యంగా ఎంపీడీవో సార్ గారికి చెప్తున్నాము శ్రీ బాలాజీ కిరణ స్టోర్ వెనకాల 10 మీటర్ల దూరం ఉన్న హాస్పెటల్కు గర్భిణీ స్త్రీలు వస్తుంటారు మరియు ముందట 10 మీటర్ల దూరంలో ఉన్న పసికందులు స్కూల్ పసికందులు ఇది దృష్టిలో పెట్టుకొని మీరు యాక్షన్ తీసుకొని యెడల మీపైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరుతాము కొన్నెల కార్యదర్శి గారు రాజకీయం చేస్తున్నారు రాజకీయం చేస్తే మీ పదవికి రాజీనామా చేయండి లేదంటే సైలెంట్గా ఊరుకోండి

# అంబేద్కర్ సేవా సమితి ఆందోల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అందోల్ ఆర్డిఓ, ఎమ్మార్వోకు ఇండ్ల సమస్య పరిష్కరించాలని వినతి

**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**
మాకు న్యాయం కావాలని శుక్రవారం నాడు పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామస్తులు అందోల్ ఆర్డీవో, ఆందోల్ ఎమ్మార్వో లకు వినతిపత్రాన్ని సమర్పించారు. గత 50 సంవత్సరాల క్రితం పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించింది సర్టిఫికెట్లు కూడా జారి చేసింది. అప్పుడున్న ఉమ్మడి ఆందోల్ డివిజన్ తాసిల్దార్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగింది. అప్పట్లో ఉన్నవారు ఇల్లు కట్టుకున్నారు లేనివారు పూరి గుడిసెలు వేసుకొని ఉన్నారు. ప్రస్తుతం ఇప్పుడు భూమి అమ్మిన యజమాని వారసుడు ఈ భూమి నాది నా భూమి లో ఎలా ఇందిరమ్మ ఇండ్లు కడతారు అని అడ్డుపడుచున్నాడు. అప్పటి ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇవ్వాలని అందోల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు డాకూర్ గోపాల్, మాణయ్య, దేవచిత్తము, శారద, విజయ, మైనార్టీ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాయలసీమ ద్రోహి జగన్..
# అభివృద్ధి చేసింది ఒక్క టీడీపీనే

## : మంత్రుల ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి

**నంద్యాల ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం, తిరుమల లడ్డు కల్తీ పాపాన్ని పక్కదారి పట్టించడానికే వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి మరియు నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీమ ప్రాజెక్టుల పితామహుడు ఎన్టీఆర్ అని రాయలసీమ కరువు తీర్చడానికి తెలుగు గంగ, ఎస్ఆర్.బిసి వంటి భారీ ప్రాజెక్టులను ప్రారంభించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దేనని గుర్తు చేశారు. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు హయాంలో రూ. 12,000 కోట్లు ఖర్చు చేసి జిల్లాలోని అన్ని చెరువులకు నీరు అందించామని, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా 13 పంపులను ప్రారంభించి రైతులకు అండగా నిలిచామని తెలిపారు.

**అనుమతులు లేని ప్రాజెక్టులతో దోపిడీ**

"రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి, కేవలం మట్టి పనుల పేరుతో జగన్ తన అనుచరుల జేబులు నింపుకున్నారని. అనుమతులు లేనందున ఎన్.జిటీ జరిమానా వేసినా, అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ స్టేను తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదు?" అని నిలదీశారు. అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం జగన్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు.

తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయినప్పుడు కేవలం 5 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించి రబీ పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుదని . వైసీపీ ఐదేళ్లలో కేవలం రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రూ. 8,000 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వేల ఎకరాల్లో సోలార్ ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. జగన్ నిజంగా రాయలసీమ బిడ్డ అయితే, అసెంబ్లీకి వచ్చి సీమ అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రులు సవాల్ విసిరారు.

**లడ్డు వివాదం నుండి తప్పించుకోవడానికే 'చలో పోతిరెడ్డిపాడు'**

తిరుమల లడ్డు అపవిత్రతపై ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని తట్టుకోలేక, దాన్ని పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఇప్పుడు 'చలో పోతిరెడ్డిపాడు' వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రులు ఎద్దేవా చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన సొంత ఊరిలో కట్టిన షాదీఖానాకే నిధులు తెచ్చుకోలేకపోయారని మంత్రి ఫరూక్ విమర్శించారు. అభివృద్ధిపై చర్చించే అర్హత వైసీపీ నేతలకు లేదని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి మనుగడ ఉండదని వారు స్పష్టం చేశారు.

# సి.ఎస్.ఐ నూతన కాంప్లెక్స్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుత్తి ఫిబ్రవరి 06 ( రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణ అభివృద్ధికి మరో ముందడుగుగా, సి.ఎస్.ఐ చర్చి ఆధ్వర్యంలో నిర్మించిన నూతన కాంప్లెక్స్‌లను గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం రెవరెండ్ బిషప్ ఐజాక్ వరప్రసాద్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, నూతన కాంప్లెక్స్‌లో రూములు తీసుకున్న వ్యాపారస్తులు మంచి వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చిరు వ్యాపారస్తుల అభివృద్ధితో పాటు గుత్తి పట్టణం సమగ్రంగా ఎదగాలని, వ్యాపారులు విజయవంతమైతే సి.ఎస్.ఐ చర్చి వారు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. నూతనంగా వ్యాపారాలు ప్రారంభించిన వ్యాపారస్తులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం త్వరలో నిర్మించబోయే నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, క్రైస్తవులను అన్ని విధాలుగా ఆదుకుంటోందని పేర్కొన్నారు. సి.ఎస్.ఐ నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు




**రెవరెండ్ బిషప్ ఐజాక్ వరప్రసాద్ మాట్లాడుతూ,**

కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి ఆహ్వానాన్ని స్వీకరించి విచ్చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఇచ్చిన సూచనలను తప్పకుండా పాటిస్తామని, గుత్తి పట్టణ అభివృద్ధిలో సి.ఎస్.ఐ చర్చి ఒక భాగంగా నిలవడం గర్వకారణమని అన్నారు. త్వరలోనే నూతన వ్యాపార భవనాల నిర్మాణాన్ని పూర్తి చేసి, చిరు వ్యాపారస్తులకు మేలు కలిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా తహసిల్దార్ పుణ్యవతి ఉప తాహసిల్దార సూర్యనారాయణ రెవరెండ్ రస్సెల్ కిరణ్, రెవరెండ్ బెనహర్, రెవరెండ్ ఆనంద్ రావు, రెవరెండ్ సాల్మన్, రెవరెండ్ వినయ్ కుమార్, పాస్టర్ డేవిడ్ నాయక్, మరీ కుమార్, అన్నీస్, మోసెస్, డానిల్, సి.ఎస్.ఐ సంఘ సభ్యులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య పట్టణ కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్ సాంబశివ యాదవ్ శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి మాజీ సర్పంచ్ వెంకట రాముడు సర్పంచ్ భరత్ బోర్వెల్ నాగరాజ్ రైటర్ రామకృష్ణ ఊబిచర్ల ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు పరశురాం ఈరన్న గౌడ్ మాజీ కౌన్సిలర్ సుంకన్న కె.బి రామకృష్ణ వీరాంజనేయులు సరోజమ్మ మాజీ సర్పంచ్ సుంకన్న మాజీ సర్పంచ్ తిరుపాల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలోని వివిధ పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ.

## తిక్క స్వామి దర్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన.- జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.





**నంద్యాల క్రైమ్ ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నంద్యాల పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ , ఫింగర్ ప్రింట్ కార్యాలయం మరియు తిక్క స్వామి దర్గా వద్దగల బందోబస్తు ఏర్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిక్కస్వామి దర్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి దర్గాను సందర్శించే భక్తులకు మరియు పట్టణ ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం సిబ్బందిని అప్రమత్తం చేస్తూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఫింగర్ ప్రింట్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయ పరిసర ప్రాంతాలను మరియు స్టేట్ క్రిమినల్ డేటా బేస్ మరియు సెంట్రల్ క్రిమినల్ డేటా బేస్ లను పరిశీలించి పలు సూచనలు తెలియజేయడం జరిగింది. అనంతరం కార్యాలయ పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. నంద్యాల పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా స్టేషన్ వద్ద గల ఫిర్యాదుదారులతో మాట్లాడి పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నాడు అనంతరం స్టేషన్ నందు పలు రికార్డులను పరిశీలించడం జరిగింది.

# ఆళ్ళగడ్డ టౌన్ లో వీధి కుక్కలను అరికట్టండి.



**ఆళ్ళగడ్డ ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)** ఆళ్లగడ్డ టౌన్ లో వీధి కుక్కలను అరికట్టాలని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిషోర్ కు వినతి పత్రం అందజేసిన ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ టౌన్ లో వీధి కుక్కలు ఎక్కువగా ఉండడం కారణనంగా రహదారులలో స్కూల్ కి వెళ్లే చిన్నపిల్లలను, పెద్దలను, ముసలి వాళ్ళను కూడా గాయపరుస్తున్నాయి. కుక్కలు కరవటం వల్ల రాబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉంది కనుక వీధి కుక్కల వల్ల ఆళ్లగడ్డ టౌన్ ప్రజలు రోడ్ల మీద తిరగాలంటేనే ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది, ముఖ్యంగా స్కూల్ కి వెళ్లే చిన్నపిల్లలను వీధుల్లో ఆడుకునే చిన్నపిల్లలను గాయపరుస్తున్నాయి. వీధి కుక్కల సమస్య గురించి గాయాల పాలైన పిల్లల తల్లిదండ్రులు జనసేన పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకువచ్చారు. కనుక కమిషనర్, మున్సిపల్ చైర్మన్ వెంటనే చర్యలు తీసుకొని వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపడవలసిందిగా కోరారు. వీది కుక్కల సమస్యల గురించి కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, మైలారు శ్రీరాములు, కొండపేట వీరయ్య, బావికాడ గుర్రప్ప, దూలం చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ.




**నంద్యాల జిల్లా క్రైమ్ ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల జిల్లా నందికొట్కూరు సర్కిల్ ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం. నాగేష్ ఉద్యోగ నిర్వహణలో ఉంటూ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరిగింది. సదరు పోలీస్ కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందన్నదానికి నిదర్శనంగా పోలీస్ చీఫ్ ఆఫీసు నుండి రావలసిన బెనిఫిట్స్ ను ఉన్నతాధికారులతో మాట్లాడి మృతుడు రెండవ కుమారునికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో 20,45,000/-రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, నాగేష్ కుటుంబానికి రావలసిన మరిన్ని బెనిఫిట్స్ ను త్వరగా అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

## శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం



**తిరుమల,ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

హైదరాబాద్,**ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)** హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# బానిస భావజాలంలో విమర్శల జోరు !

విజయవాడ,ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్



ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మఠాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదనుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

## ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత

చెన్నై,,ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)

మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని




దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# మిర్చిరైతులకు మంచి రోజులు

## వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

వరంగల్,,ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)



మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.నవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# టీబీని పసిగట్టే ఏఐ స్టెతస్కోప్‌లు..

## వైద్య రంగంలో సరికొత్త ఆవిష్కరణ

**టీబీ స్క్రీనింగ్‌లో ఏఐ ఆధారిత డిజిటల్ స్టెతస్కోప్‌లు**

**ప్రస్తుత పద్ధతుల్లోని లోపాలకు పరిష్కారంగా కొత్త టెక్నాలజీ**

**తక్కువ ఖర్చు, రేడియేషన్ లేకుండా సురక్షితమైన పరీక్ష**

**ఊపిరితిత్తుల శబ్దాలను విశ్లేషించి వ్యాధిని గుర్తించే సామర్థ్యం**

**భారత్ వంటి దేశాల్లో ఈ విధానంపై ఆశాజనక ఫలితాలు**




చెన్నై,ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది మరణాలకు కారణమవుతున్న క్షయ (టీబీ) వ్యాధిని తొలిదశలోనే గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డిజిటల్ స్టెతస్కోప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ఓ కొత్త అధ్యయనం తేల్చింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో టీబీ స్క్రీనింగ్‌లో ఉన్న లోపాలను ఈ టెక్నాలజీతో అధిగమించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నివేదిక ప్రకారం, ప్రస్తుత స్క్రీనింగ్ విధానాల ద్వారా ఏటా సుమారు 27 లక్షల టీబీ కేసులను గుర్తించలేకపోతున్నారు. లక్షణాలు లేని వారిని గుర్తించడం, ఎక్స్‌రే వంటి పరీక్షల అధిక ఖర్చు, రేడియేషన్ భయాలు వంటివి ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ సవాళ్లకు ఏఐ ఆధారిత డిజిటల్ స్టెతస్కోప్‌లు సరైన పరిష్కారం చూపగలవని 'మెడ్ (సెల్ ప్రెస్)' జర్నల్‌లో ప్రచురితమైన కథనంలో అంతర్జాతీయ నిపుణులు పేర్కొన్నారు.కెనడాలోని మెక్‌గిల్ యూనివర్సిటీ పరిశోధకుడు మధుకర్ పాయ్ నేతృత్వంలోని బృందం ఈ అధ్యయనం చేసింది. ఏఐ స్టెతస్కోప్‌లు ఊపిరితిత్తుల శబ్దాలను (ఆస్కల్టేషన్), దగ్గును విశ్లేషించి వ్యాధి లక్షణాలను గుర్తిస్తాయి. మానవ చెవికి కూడా వినిపించని అతి సూక్ష్మమైన శబ్దాలను సైతం ఇవి పసిగట్టగలవని పరిశోధకులు వివరించారు. భారత్, పెరూ, దక్షిణాఫ్రికా, ఉగాండా వంటి దేశాల్లో జరిపిన ప్రాథమిక అధ్యయనాల్లో ఆశాజనక ఫలితాలు వచ్చాయి.

ఈ టెక్నాలజీ తక్కువ ఖర్చుతో కూడుకున్నది కావడమే కాకుండా, ఎలాంటి రేడియేషన్ ప్రమాదం లేకపోవడంతో గర్భిణులకు కూడా సురక్షితమని నిపుణులు తెలిపారు. ఖరీదైన ఎక్స్‌రే పరికరాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఈ ఏఐ స్టెతస్కోప్‌లు టీబీ నిర్ధారణలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడతాయని, వైద్య సేవలను అందరికీ చేరువ చేస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

## ముగ్గురు మావోయిస్టుల మృతి



రాయపూర్,,ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)

మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ఒూఒఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# సుస్థిర సహజ వనరుల నిర్వహణకు

# నాబార్డు వాటర్‌షెడ్ ప్రాజెక్టులు కీలకం

### వాటర్‌షెడ్ అభివృద్ధి ద్వారా గ్రామీణ జీవనోపాధుల బలోపేతం

### భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి





**నంద్యాల, ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్)**

సుస్థిర సహజ వనరుల నిర్వహణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర జీవనోపాధుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నాబార్డు ఆర్థిక . తెలిపారు. శుక్రవారం ప్యాపిలి మండలం ఎస్. రంగాపురం గ్రామంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు సూర్యప్రకాశ్ రెడ్డి గారితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. డీడీఎం నాబార్డు కే.ఆర్.డి. కార్తీక్, ఎస్ఆర్ఈడీ ఎన్జీవో అధ్యక్షులు దామోదర్ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు, డ్వామా పీడీ సూర్యనారాయణ, డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ మరియు డీడీఎం నాబార్డు కలిసి ప్రాజెక్టు పరిధిలోని సీబీపీ రిడ్జ్ ప్రాంతంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ పనులను జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ పనుల ద్వారా మట్టి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్య పెంపు, భూసార అభివృద్ధికి సంబంధించిన క్షేత్రస్థాయి చర్యలకు శ్రీకారం చుట్టినట్లయిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే కలచట్ల వాటర్‌షెడ్ పరిధిలో సామాజిక మరియు జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటినట్లు చెప్పారు. అదే విధంగా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) లబ్ధిదారులకు జీవనోపాధి సహాయ చెక్కులు పంపిణీ చేసి, గ్రామీణ కుటుంబాల ఆదాయ వనరులు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. జీవనోపాధి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, ఉద్యానవన శాఖతో సమన్వయంతో కలచట్ల వాటర్‌షెడ్ లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ కూరగాయల విక్రయ యంత్రాలను పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. ఇవి విలువ ఆధారిత వ్యాపారాన్ని ప్రోత్సహించడంతో పాటు, శుభ్రమైన శక్తి వినియోగం ద్వారా చిన్న వ్యాపారులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించి, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు డ్రిప్ ఇరిగేషన్ కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. దీని వల్ల సాగునీటి సమర్థ వినియోగంతో పాటు పంట దిగుబడులు మెరుగుపడనున్నాయని అన్నారు. అదేవిధంగా సౌరశక్తితో పనిచేసే ఆటోమేటిక్ బయో–రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా సహజ వ్యవసాయానికి అవసరమైన కషాయాల తయారీ జరగడంతో పాటు, రైతుల్లో సహజ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రచారానికి ఇది కీలక కేంద్రంగా నిలవనుందని కలెక్టర్ పేర్కొన్నారు. లిఈ కార్యక్రమంలో భాగంగా మొబైల్ డ్రిప్ ఇరిగేషన్ విధానం, డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానాల ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తంగా ఈ కార్యక్రమం వాటర్‌షెడ్ అభివృద్ధి, జీవనోపాధుల మెరుగుదల, సహజ వ్యవసాయం వంటి అంశాలపై అన్ని శాఖల సమన్వయంతో అమలవుతుందని కలెక్టర్ అన్నారు.

# యాగంటి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను

# విజయవంతం చేద్దాం!

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయండి -శివరాత్రి రోజు వాహనాలకు టోల్ ఫ్రీ

### భక్తులకు ఉచిత లడ్డును ప్రసాదం పంపిణీ -ఆయకట్టు గ్రామాల ప్రజలు క్యూలైన్ దర్శనం చేసుకోవాలి

### మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధనరెడ్డి





**నంద్యాలఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్):** ఈ నెల 14 నుంచి 18 వరకు అత్యంత ఘనంగా జరిగే యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు. శుక్రవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. అంతకు ముందు ఆయన భక్తుల వాహన సౌకర్యాలకు సంబంధించి వాహనాల పార్కింగ్ కోసం నూతనంగా చేపట్టిన పార్కింగ్ స్థలాన్ని, బండలాగుడు పందెల ఏర్పాట్లకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం యాగంటి క్షేత్రానికి వచ్చి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయంలోకి వెళ్లి స్వామివార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం నిర్వహించిన సమీక్షా

సమావేశంలో బనగానపల్లె ఇంచార్జి ఆర్డీవో నరసింహులతో కలిసి బనగానపల్లె మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, పాలక మండలి సభ్యులతో బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ

సీఎం చంద్రబాబు సూచనల మేరకు అత్యంత వైభవంగా యాగంటి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని

శ్రీశైలం, మహానంది తర్వాత యాగంటి ఆలయానికి అంతటి ప్రాముఖ్యత ఉందని, కర్ణాటక, తెలంగాణలతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి భక్తులు విచ్చేస్తారని వారిని సంతృప్తి కలిగించే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న భద్రతా చర్యలు, క్యూలైన్లలో భక్తుల దర్శనం కోసం తీసుకుంటున్న చర్యలపై పలు సూచనలు చేశారు.

శివరాత్రికి యాగంటికి వచ్చే భక్తులకు ఆరోజున టోల్ గేట్ ఫీజు వసూలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సొంత నిధులతో భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు.

బ్రహ్మోత్సవాల రద్దీ నేపథ్యంలో అదనపు ఆర్టీసీ సర్వీసులను ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, భారీగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం పారిశుధ్యంగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో భక్తులకు ఎలాంటి అసౌకర్యం రాకుండా చూడాలని అన్నారు. ప్రధానంగా క్యూలైన్ ఏర్పాట్లు, పారిశుద్యం, వైద్యం, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. భక్తులకు ఆరోగ్యపరమైన సేవలు అందించే విషయంలో లోటుపాట్లు రాకుండా చూడాలని ఆదేశించారు. యాగంటి క్షేత్ర ఆయకట్టు గ్రామాల ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక దర్శనం పేరిట దూరప్రాంతలనుంచి వచ్చే భక్తులకు ఇబ్బంది పెట్టవద్దని ప్రతి ఒక్కరు క్యూలైన్ ద్వారానే స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో బనగానపల్లె ఇంచార్జి ఆర్డీవో కేపీ నరసింహులు, ఆలయ ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి చంద్ర మౌళీశ్వరరెడ్డి ఎమ్మార్వో బత్తుల నారాయణ రెడ్డి, సిఐ ప్రవీణ్ కుమార్ వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బందిపాల్గొన్నారు.

**యాగంటిలో మంత్రి బీసీ జనార్ధనరెడ్డి ప్రత్యేక పూజలు**

శుక్రవారం యాగంటి దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో డి పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ సంప్రదాయం ప్రకారం వేదమంత్రోచ్చరణాల మధ్య స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు మంత్రి బిసి జనార్ధనరెడ్డికి సాంప్రదాయరీతిలో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**బండలాగుడు పోటీల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

యాగంటిలో మహా శివరాత్రిబ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యాగంటిలో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఎడ్ల బండలాగుడు పోటీల స్థలాన్ని. మంత్రి బీసీజేఆర్ అధికారులతో కలిసి పరిశీలించి, ఏర్పాట్లను పరిశీలించారు. అంతకు ముందు ఆయన

రైతు సంబరాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి 18 వ తేదీ వరకు వృషభాల బండలాగుడు పోటీల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేలా ఈ పోటీలు నిర్వహించడం మంచి పరిణామని అన్నారు. రైతులకు గౌరవం, గుర్తింపు పెంచేలా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి తరానికి ఎద్దుల పోటీల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు

## తిక్క స్వామి ఉరుసు మహోత్సవానికి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి





**నంద్యాల ఫిబ్రవరి 06 (రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ లోని తిక్క స్వామి దర్గా ఉరుసు మహోత్సవంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత 75 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో కుల మతాలకతీతంగా నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంతంలో వారు విశేషంగా తిక్క స్వామి వారి దర్గాను దర్శించుకుని ఉరుసు మహోత్సవంలో వేలాదిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కౌన్సిలర్ కృష్ణమోహన్ , 24 వ వార్డు ఇన్చార్జి రహంతుల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూలు ఆజాద్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధిఅనిల్ అమృతరాజ్, జలిల్,మా బాషా,శ్రీను, అడ్వకేట్ పునీత్ కుమార్,కరీం ఖాన్, నవ్యాంధ్ర రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు కబీర్,సుబ్బమ్మ మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు

# ఏసీబీ వలలో నంద్యాల జిల్లా ... ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్.

### రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన, మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్..!!



**నంద్యాల ఫిబ్రవరి 6 (రిపబ్లిక్ న్యూస్)**

ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.రమేష్ బాబు ఏసీబీ వలలో చిక్కారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎన్ఎస్ సాజిద్ బాషా ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అనుమతి కోసం మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. లంచం ఇస్తేనే.. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అనుమతి ఇస్తామని కమిషనర్ చెప్పడంతో.. సాజిద్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్‌బాబు సమక్షంలో బిల్ కలెక్టర్ భాస్కర్‌కు రూ.20వేలు లంచం ఇస్తుండగా.. ఏసీపీ– డీఎస్పీ సోమన్న రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరినీ అరెస్టు చేసినట్టుఏసీబీ అధికారులు తెలిపారు.

## 'రైతు సంబరాలు' ఎడ్ల బలప్రదర్శన పోటీల పోస్టర్ ను రిలీజ్ చేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ఫిబ్రవరి 06( రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల... ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 16వ తేదీన భారీ ఎత్తున 'రైతు సంబరాలు' నిర్వహించనున్నారు. మహానంది మండల టీడీపీ రైతు కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అఖిల భారత స్థాయిలో 'ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన' పోటీలు 16-02-2026 (సోమవారం) ఉదయం 8:00 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని వాటికి సంబంధించిన పోస్టర్ ను ఈరోజు నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ విడుదల చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, నరాల మౌలిశ్వర్ రెడ్డి, కంచర్ల శివ, రాముడు, ఉల్లి మధు, పాశం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ టౌన్ హాల్ నందు జరిగే రంజన్ మాస ధార్మిక సదస్సుకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం

### నేడు జమాతుల్ ఉలేమా వల్ అఐమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ అల్ హింద్ అధ్వర్యంలో సదస్సు



**నంద్యాల ఫిబ్రవరి0 6( రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల పట్టణం మున్సిపల్ టౌన్ హాల్ నందు ఈ నెల 7వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల నుండి జమాతుల్ ఉలేమా వల్ అఐమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ అల్ హింద్, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో రంజాన్ స్వాగత ధార్మిక సదస్సుకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు హజ్రత్ అబ్దుల్ హాది సాహెబ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, మౌలానా హుస్సేన్ సాహెబ్ రశాది, మౌలానా ఇద్రిస్ సాహెబ్,మౌలానా రషీద్, మౌలానా షరీఫ్, మౌలానా ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ధార్మిక సదస్సుకు హైదరాబాద్, బెంగుళూరుకు చెందిన మత పెద్దలు తమ సందేశాలు, రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉపవాస దీక్షల గురించి, జకాత్ తదితర అంశాలపై ప్రసంగాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కావున ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ సదస్సుకు మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లుచేశామని, సదస్సు అనంతరం భోజన వసతి కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com